**S.V. ARTS COLLEGE (Autonomous), TTD,TIRUPATI**

**(Accredited by NAAC with A+ Grade)**

# ADMISSION NEWS 2025-26

ఈనాడు
epaper.eenadu.net

## డిగ్రీ కళాశాలలకు ప్రవేశాల కళ

- రెండు రోజులుగా అలాట్‌మెంట్ అందజేత
- మూడు మాసాలు ఆలస్యంగా తరగతులు



ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్‌రెడ్డి నుంచి నియామకపత్రం అందుకుంటున్న విద్యార్థిని

**తిరుపతి (విద్య), న్యూస్‌టుడే:** డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ఊపందుకుంది. మొదటి విడత ఆన్‌లైన్ అలాట్‌మెంట్ పూర్తికావడంతో విద్యార్థులు గురు, శుక్రవారాలు ఆయా కళాశాలల్లో రిపోర్ట్ చేశారు. 60% విద్యార్థులు బీఎస్సీ, బీకాం కంప్యూటర్ సైన్స్‌కే మొగ్గుచూపారు. మరోవైపు ప్రవేశాలు మూడు నెలలపాటు ఆలస్యం కావడంతో విద్యార్థులు తరగతులకు హాజరుకాలేకపోయారు.

ఇంజినీరింగ్, నర్సింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు తమకు ఫీజు బకాయిలు చెల్లించాలంటూ డిమాండు చేస్తున్నాయి. విద్యాశాఖ మంత్రికి ఐదుగురు ఎమ్మెల్సీల సహకారంతో వినతిపత్రాన్ని సమర్పించారు.

**ఎస్వీయూ పరిధిలోని డిగ్రీ కళాశాలలు**

- ప్రభుత్వ 18
- ప్రైవేటు 103
- సీట్లు 30,000
- చేరికలు : 16,214

- తితిదే కళాశాలలు 4
- సీట్లు 3,736
- ప్రవేశాలు 1,704

Date : 20/09/2025 EditionName : ANDHRA PRADESH( TIRUPATI ) PageNo : 01

www.suryaa.com

21 Sep 2025 - Page 6

# ఫస్ట్ ఫేస్లో 25శాతం అడ్మిషన్లు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలో ఇప్పటి వరకు తొలివిడత అడ్మిషన్లు కేవలం 25శాతం మించకపోవడం విశేషం. ఉన్నత విద్యామండలి వ్యవహార శైలితో నాలుగు నెలల ఆలస్యంగా ప్రారంభమైన డిగ్రీ ప్రవేశా ప్రక్రియ నత్తనడకన నడుస్తోంది. జిల్లాలోని సుమారు 17 ప్రభుత్వ కళాశాలలో ఇప్పటీ వరకు కేవలం 25 శాతం అడ్మిషన్లు మాత్రమే జరిగినటుల అధికారిక సమాచారం. డిగ్రీ కోర్సులపై విద్యార్థులు పెద్దగా మొగ్గు చూపడం లేదని తొలివిడత అడ్మిషన్ల ప్రక్రియను పరిశీలిస్తే స్పష్టంగా అర్ధమవుతోంది. కానీ టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎస్వీ ఆర్ట్స్, ఎస్వీడబ్ల్యూ, ఎసీఎస్ ఆర్ట్స్ కళాశాలలో కాస్త మెరుగుగా 45శాతం ప్రవేశాలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. కాగా సోమవారం తొలివిడత అడ్మిషన్లకు చివరి తేదీగా ఉన్నత విద్యామండలి నిర్ణయించిన విషయం విదితమే. మలివిడత అడ్మిషన్లపై ఇప్పటీ వరకు ఉన్నత విద్యామండలి స్పష్ట ఇవ్వాల్సి ఉంది.